ప్రభాత **ఉదయం**
తెలుగు దినపత్రిక


**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 281 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 20 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




### మున్సిపల్ ఎన్నికలకు
# కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

**హైదరాబాద్, జనవరి 19 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల –దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్–తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం–కొండా సురేఖ, మహబూబాబాద్ – పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ – దామోదర రాజనరసింహ, జహీరాబాద్ – అజారుద్దీన్ మెదక్ – వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ – వాకిటి శ్రీహరి, నల్గొండ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి – సీతక్క, వరంగల్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి – జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

## అక్రమార్కులపై ఎందుకు
# చర్యలు తీసుకోరు

### నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ
### పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న




**హైదరాబాద్, జనవరి 19 (ప్రభాత ఉదయం)**

నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. ..మిగతా 2లో

# మేడారంలో గద్దెల పునఃప్రారంభం



### కటుఉంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్

**మేడారం, జనవరి 19 (ప్రభాత ఉదయం)**

మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





## మున్సిపల్ ఎన్నికల్లో
# బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రేవంత్ రెడ్డి నిలువెల్లా తెలంగాణ ద్రోహి..
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- షకీల్ నాయకత్వంలో 36 కౌన్సిలర్ స్థానాలు బీఆర్ఎస్‌వే
- మహిళలకు రూ.2,500 హామీ మోసం.. ఒక్కో మహిళకు రూ.60 వేల బాకీ
- రైతులను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పాలన
- అవినీతి కుంభకోణాల్లో కాంగ్రెస్ మంత్రులు
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

6



# స్పీకర్‌పై బిజెపి కోర్టు ధిక్కరణ కేసు

### నోటీసులు జారీ చేసిన సుప్రీం

**హైదరాబాద్, జనవరి 19 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.

## బీజేపీ కొత్త బాస్‌గా
# నితిన్ నబిన్ ఎన్నిక

### కమల దళపతిగా యువ నాయకుడు
### జేపీ నడ్డా వారసుడిగా బాధ్యతలు.. 37 సెట్ల నామినేషన్లు అన్నీ ఆయనకే
### అధికారిక ప్రకటన చేసిన ఎన్నికల అధికారి కె.లక్ష్మణ్

**న్యూఢిల్లీ, జనవరి 19 (ప్రభాత ఉదయం)**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం ఒక్కటే నామిషన్ దాఖలు కావడంతో నితిన్ నబీన్ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ప్రకటించారు. దిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు జీూ నడ్డా నితిన్ తరఫున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, కిరణ్ రిజిజు, పలువురు బీజేపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత నితిన్ నబీన్‌కు మద్దతుగా బీజేపీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, అన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు లేఖలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పార్లమెంటరీ బోర్డు తరఫున కూడా నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్ అందించారు. మొత్తం 37 నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు రిటర్నింగ్



అధికారి లక్ష్మణ్ ప్రకటించారు. ఉపసంహరణకు గడువు ఉన్నందున నితిన్ ఎన్నికను మంగళవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం నితిన్ నబీన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు.

37 సెట్ల నామినేషన్లు అన్నీ ఆయనకే

బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం (జనవరి 19) మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఈ ..మిగతా 2లో



# అరబ్ అధ్యక్షుడి భారత్ పర్యటన

### స్వయంగా స్వాగతించిన ప్రధాని
### ఒకే కారులో ప్రయాణించిన ఇరు దేశాల నేతలు

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు

మొదటి పేజీ తరువాయి...



మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము

అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు.కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.



# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

### పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం

### 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే

### కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం

### మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ

హైదరాబాద్, జనవరి 19 (ప్రభాత ఉదయం)

:సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ల్లెను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని

ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

### పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్

### ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ

న్యూఢిల్లీ, జనవరి 19 (ప్రభాత ఉదయం)

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉ ందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# వందేభారత్‌లో బిన్నంగా టిక్కెట్ క్యాన్సిలేషన్ రూల్

### నాలుగు గం..ల ముందు వరకు నో రిటర్న్

న్యూఢిల్లీ, జనవరి 19 (ప్రభాత ఉదయం)

దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు. 72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత విధిస్తారు. 72 గంటల నుంచి 8 గంటల మధ్య టికెట్ ధరలో 50శాతం కోత ఉంటుంది. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ ఉన్నప్పుడు టికెట్ రద్దు చేస్తే డబ్బులు వాపస్ రావు. సాధారణ రైళ్లలో సాధారణ ఎక్స్‌ప్రెస్ లేదా మెయిల్ రైళ్లలో టికెట్ ధరలు ఫ్లాట్‌గా ఉంటాయి. తరగతిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి. 4 గంటల ముందు వరకు టికెట్ రద్దు చేసినా కొంత నగదు వెనక్కి వస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫామ్ అయినవారికే ప్రయాణానికి అనుమతిస్తారు. ఆర్ఏసీ కి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫామ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే అంటే 60 రోజుల ముందు నుంచి అన్ని బెర్తులూ అందుబాటులో ఉ ంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది. 400 కిలోమీటర్ల కంటే తక్కువగా ఎంత దూరానికి ప్రయాణించినా కనీస టికెట్ ధర రూ.960 చెల్లించాల్సి ఉంటుంది.

# అరబ్ అధ్యక్షుడి భారత్ పర్యటన

### స్వయంగా స్వాగతించిన ప్రధాని

### ఒకే కారులో ప్రయాణించిన ఇరు దేశాల నేతలు

న్యూఢిల్లీ, జనవరి 19 (ప్రభాత ఉదయం)

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం, అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పెట్టెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతో పాటు కుంకుమ పువ్వు అందజేశారు.ఇరాన్-అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది

# బీజేపీ కొత్త బాస్‌గా నితిన్ నబిన్ ఎన్నిక

మొదటి పేజీ తరువాయి...

సమయంలో మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు కాగా అన్నీ నితిన్ నబిన్‌కు మద్దతు ఇచ్చారు.

ఎన్నికల ప్రక్రియ సాగిందిలా

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ముందుగా రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావాలి. దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కనీసం 50 శాతం చోట్ల రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక జరగాలి. ఇప్పటికే 30 రాష్ట్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక పూర్తయింది. ఇది అవసరమైన కోరం కంటే చాలా ఎక్కువ. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇచ్చారు. సోమవారం నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా ముగించారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయి?

బీజేపీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 ప్రకారం ఈ ఎన్నిక జరిగింది. ఆర్టికల్ 19 ప్రకారం, పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఎలక్టోరల్ కాలేజీ ద్వారా జరుగుతుంది. ఇందులో జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓటర్లుగా ఉంటారు. ఆర్టికల్ 21 ప్రకారం అర్హులైన ఏ సభ్యుడైనా వరుసగా రెండు పర్యాయాలు (ఒక్కోటి 3 ఏళ్లు) అధ్యక్షుడిగా కొనసాగవచ్చు. అధ్యక్ష పదవికి పోటీ చేసే వ్యక్తి కనీసం 4 పర్యాయాలు క్రియాశీలక సభ్యుడిగా ఉండాలి. మొత్తంగా 15 ఏళ్ల పాటు పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలి. ఎలక్టోరల్ కాలేజీలోని ఏవైనా 20 మంది సభ్యులు ఉమ్మడిగా ఒక పేరును ప్రతిపాదించవచ్చు. నితిన్ నబిన్ విషయంలో ఏకంగా 37 సెట్ల నామినేషన్లు రావడం విశేషం.

ఓటమి తెలియని నాయకుడు

బిహార్‌లోని కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో బిహార్‌లోని బాంకీపుర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రముఖ సినీనటుడు శతృఘ్నసిన్హా కుమారుడు లవ్‌సిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. అంతకుముందు పార్టీ యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేసి అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన తండ్రి నబీన్‌కిశోర్ ప్రసాద్ సిన్హా బిహార్ బీజేపీలో పెద్దనేతగా గుర్తింపు పొందారు. 2005లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో తొలిసారి గెలిచిన ఆయన ఆ తర్వాత, ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. 1980 మే 23న రాంచీలో జన్మించిన నబీన్‌సిన్హా విద్యాభ్యాసం దిల్లీలో పూర్తయింది.

# దావోస్‌కు చంద్రబాబు నాయుడు

### జ్యూరిచ్‌లో ఎన్నారై టిడిపి నేతల ఘన స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 19 (ప్రభాత ఉదయం)

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయలుదేరి వెళ్లారు. జ్యూరిచ్‌లో చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు బృందానికి యూరప్‌లోని 20కిపైగా దేశాల నుంచి ఎన్నారైలు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలి వచ్చి స్వాగతం పలికారు. అలాగే స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబుతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనతో సమావేశం కావడం తనకు ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోలను సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే దావోస్ - క్లోస్టర్స్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం కోసం జ్యూరిచ్ చేరుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 'సంభాషణ స్ఫూర్తి' అనే థీమ్‌తో జరిగే ఈ సమావేశం, భవిష్యత్తును రూపొందించడానికి ఉ పయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపార, ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు, పౌర సమాజం, విద్యా సంస్థల నుండి నాయకులను ఒకచోట చేర్చే ప్రపంచ వేదిక ఈ ఫోరమని ఆయన అభివర్ణించారు. సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. తన రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వకారణంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ తమకు స్వాగతం పలికారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సంబంధించిన ఫొటోలను సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే అసోం సీఎం హిమంత్ బిశ్వాస్‌తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## శ్రీ కొండల లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వర్సిటీ ప్రతిష్టను

# దెబ్బతీస్తే సహించేది లేదు

### నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య

### కార్యదర్శి చెంచు రామయ్య

**బుద్వేల్, జనవరి 19 (ప్రభాత ఉదయం) :**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య, కార్యదర్శి చెంచు రామయ్య అన్నారు. కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను భంగం కలిగించేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. గత 12 సంవత్సరాలుగా ఒక్క నియామకం కూడా జరగని పరిస్థితుల్లో, డాక్టర్ దండ రాజిరెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి 79 అసిస్టెంట్ ప్రొఫెసర్, 17 ప్రొఫెసర్, 44 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామ కోసం అనుమతి తీసుకుని నోటిఫికేషన్ విడుదల చేశారని గుర్తు చేశారు. అధ్యాపక పోస్టులను



పోతురాజు యాదయ్య



చెంచు రామయ్య

తీసుకువచ్చి విశ్వవిద్యాలయ అభివృద్ధికి బలమైన పునాది వేయాలనుకుంటున్నారని అన్నారు . నోటిఫికేషన్ జీర్ణించు కోలేక, స్వార్థ ప్రయోజనాలతో కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ యూనివర్సిటీ గౌరవాన్ని దెబ్బతీయడం దుర్మార్గమైన చర్య అన్నారు . ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని పేర్కొన్నారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో నోటిఫికేషన్ విడుదల చేయడాన్నే వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన సమయంలో యువ శాస్త్రవేత్తల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడం మన్నించరాని నేరమని స్పష్టం చేశారు. విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధిని అడ్డుకునే ఈ రకమైన నీచ కుట్రలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. లేనిపక్షంలో సంబంధితులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని నాన్‌టీచింగ్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు.



## హైదర్ గూడ, జనప్రియ, ఎర్రబోడ, నలందానగర్, సిరిమల్లె కాలనీ, న్యూఫ్రెండ్స్ కాలనీకు ఆర్టీసీ సర్వీసులు

**రాజేంద్రనగర్, జనవరి 19(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోనిహైదర్ గూడ, జనప్రియ, ఎర్రబోడ, నలందానగర్, సిరిమల్లె కాలనీ, న్యూఫ్రెండ్స్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ డిపో నుండి బస్సు సర్వీసుల ను నూతనంగా ప్రారంభించడం జరిగిందని డిపో మేనేజర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఉప్పరపల్లి ఆరాంఘర్ నుండి హైదర్గూడ, జనప్రియ, ఎర్రబోడ, బాబుథట్టి, సన్ సిటీ కాళ్ళీ మందిర్, అప్పా జంక్షన్, నార్సింగి జంక్షన్, గచ్చిబౌలి వరసేనిమిది ట్రిప్పులు, నడుస్తాయి. అదేవిధంగా గచ్చిపాలి నుండి ఆరాంఘర్ వయా: జనప్రియ, ఎనిమి ట్రిప్పులు నడుస్తాయన్నారు. జనప్రియ నుండి గచ్చిబౌలి వైపు బస్సుల వీవులు. 07.00, 08:00, 09.20, 1020, 1605, 17:05, 1835, 19.35,జనప్రియనుండి ఆరాంఘర్ వైపు బస్సులు బయలుదేరు వెళలు: 08.40, 09.40, 11.00, 12.00, 17.55, 18.55, 20.25, 21-25,నలందానగర్ నుండి సికింద్రబాద్, =+.92, వయా: ఎర్రబోడె, జనప్రియ, హైదర్ గూడ, మెహిదీపట్నం, లక్షికాపూల్, టాంక్ బండ్ దేరా రోజుక్, ఆరు త్రిప్టులు నగుస్తాయి. 06.30, 08:50, 11:00, 13:35, 15:50, 18.15, నలందానగర్ నుండి కోఠి, 9:40, వయా: ఎర్రబోడ, జనప్రియ, హైదరూడ్, కిషన్బాగ్, పురానాపూల్, అఫల్ గంజ్ రోజుకు ఆరు ట్రిఋలు నడుస్తాయి. 07-30, 09-10, 14:55, 16:30, 18:10, 18:15 సర్వీసులు కొనసాగుతాయి. ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా డిపో మేనేజర్ కృష్ణారెడ్డి ప్రయాణికులకు సూచించారు.



బహుజన సమాజ్ పార్టీ కండువా కప్పుకున్న వల్లమల్ల ప్రవీణ్ కుమార్

## కాంగ్రెస్ పార్టీలో దళిత బహుజనులకు గుర్తింపు లేదు

### పల్లమల్ల ప్రవీణ్ కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) జనవరి 19 ( ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ పార్టీలో దళిత బహుజనులకు గుర్తింపు లేదని వల్లమల్ల ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మేడ్చల్ జిల్లా టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పదవికి రాజీనామా చేసి బహుజన సమాజ్ పార్టీలో చేరారు. మేడ్చల్ జిల్లా జిహెచ్‌ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ లోని 8వ డివిజన్ పోచారం నుండి 6,000 మంది భారీ ర్యాలీతో బయలుదేరినట్లు చెప్పారు. షాద్‌నగర్‌లో జరిగిన బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి జన్మదిన వేడుకల సందర్భంగా భారీ నిర్వహించిన నిర్వహించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ వల్ల మల్ల ప్రవీణ్ కుమార్ కు పార్టీ కండువా కప్పి సాదరంగా బీఎస్పీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వల్లమల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసినా చివరకు కుల వివక్షతో తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. తన గోడును హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోకపోవడంతోనే మనస్తాపం చెంది పార్టీని వీడినట్లు స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాయావతి ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బహుజన సమాజ్ పార్టీలో చేరానని అన్నారు. బలహీన వర్గాలను ఆదరించే నిజమైన పార్టీ బిఎస్పీ మాత్రమేనని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ కు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మరణించిన గంటా నాయక్

## ఆరాంఘర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం, ఒకరు మృతి

**బుద్వేల్, జనవరి 19 (ప్రభాత ఉదయం) :**

ఆరాంఘర్ చౌరస్తాలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యాక్టివా పై వెళ్తున్న ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హసన్ నగర్, భరత్ నగర్ కు చెందిన గంటా నాయక్ ( 70) సోమవారం ఉదయం తన యాక్టివా ఏపీ 11 పి 6204 పై ఆరాంఘర్ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో బహదూర్ పురా నుంచి ఆర్ఎంసి లోడుతో వస్తున్న అశోక్ లేలాండ్ వాహనం టీఎస్ 08బన4528 ను నడుపుతున్న సుధీర్ కుమార్ మాతో వేగంగా తన వాహనాన్నీ నడిపి గంటా నాయక్ వాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గంటా నాయక్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంలో మరణించిన గంటా నాయక్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




ప్రమాదానికి కారణమైన ఆర్ఎంసీతో ఉన్న అశోక్ లీలాండ్ వాహనం




## హార్టికల్చర్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

**రాజేంద్రనగర్, జనవరి 19(ప్రభాత ఉదయం)**

కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులువెంకటేష్, దీపారాణి, రాజేశ్వరి ,తులసి, రాణి, వేణు గౌడ్ ,ముఖేష్, కె బెంజిమెన్, వెంకటస్వామి, అపర్ణ, శ్రీవిద్య ,సావిత్రి, దుర్గ, పోతురాజు యాదయ్య, చెంచురామయ్య ,ఎం రత్నం, సంజీవరావు, సెట్విక్ శ్రావణ్, విజయ్ కుమార్ ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

### అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది

### భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు

**అమరావతి, జనవరి 19(ప్రభాత ఉదయం)**

ప్రపంచంలోని అనేక దేశాల్లో మానవ వనరుల కొరత ఉందని, ఆ కొరతకు భారత్‌లో సమాధానం లభిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్విట్జర్లాండ్‌లో అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ అయ్యారు. ఏపీ పాలసీల గురించి వివరించి.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని మృదుల్‌కుమార్‌ను కోరారు.

# ప్రజా సమస్యలే పరిష్కారం, అభివృద్దే లక్ష్యం

### దత్తాత్రయ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జనవరి 19 (ప్రభాత ఉదయం)**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్‌ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాలను కాలనీ వాసులు కార్పొరేటర్ కి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో దాదాపు తొంబై% అభివృద్ధి పనులు పూర్తైనట్లు కాలనీ వాసులే చెప్పడం సంతోషంచదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్



ఉన్న సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు. కాలనీలోని ఒక గల్లీలో మంజీరా నీటీలో డ్రైనేజీ నీరు కలిసి త్రాగునీరు కలుషితం అవ్వుతుందని కాలనీ మహిళలు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను త్వరలో పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, జగదీష్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీరేషం, అశోక్, నాగభూషణం, కృపాకర్ గౌడ్, లింగం, సత్తయ్య, ఎమ్.డి మోసిన్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, రామకృష్ణ, యాదగిరి, జిహెచ్‌ఎంసి అధికారులు, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## రుణాలు చెల్లించడంలో జిల్లా మహిళ లు ముందంజ

**జనగాం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి**



జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 19(ప్రభాత ఉదయం): ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక ఓం సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం... వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు.. ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా. జనగాం మున్సిపాలిటీ పరిధిలో గల 354 సంఘాలకు గాను ఒక కోటి 3 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు.... వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు. 18 సంవత్సరాలు వచ్చిన ప్రతీ ఒక్క మహిళ అలాగే దివ్యంగులు కూడా మహిళా సంఘం లో సభ్యత్వం తీసుకునేందుకు ప్రభుత్వం సవరణ చేసిందన్నారు. ప్రమాద బీమా, రుణ బీమా వల్ల మహిళా సంఘ సభ్యులకు భద్రత కలుగుతుందని, జిల్లా లో ప్రమాద భీమా, లోన్ భీమా ద్వారా 30 నుంచి 40 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చిందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతీ ఒక్కరి కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. విద్య మీద మహిళలు దృష్టి పెట్టి వారి పిల్లలను మంచిగా చదివించాలన్నారుగత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో రాష్ట్ర స్థాయి లో జిల్లా మూడవ ర్యాంక్ సాధించిందని అందులో ఆడపిల్లలే ముందంజ లో ఉన్నారన్నారు. అలాగే పట్టణ ప్రజలు... పారిశుధ్య నిర్వహణ లో తమ వంతు సహకారం అందించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రుణాలు తీసుకోవడం లో, అట్టి రుణలని తిరిగి చెల్లించడం లో ఎస్ఎచ్జి సభ్యులు మన జిల్లా లో ముందంజ లో ఉన్నారన్నారు. కలెక్టర్ కృషి తో ప్రజల అందుబాటులోకి బతుకమ్మ కుంట అభివృద్ధి జరిగిందన్నారు. మహిళలు తమఇంటిని శుభ్రం గా పెట్టుకున్నట్టే.. చుట్టూ పరిసరాలను కూడా శుభ్రం గా పెట్టుకోవాలన్నారు. చెత్తను సరైన చోట పడేయడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ గోపి రాం, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.






# దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

## శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా కొత్త భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత్

పటాన్ చెరు, జనవరి 19 : (ప్రభాత ఉదయం): నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్‌లో దేశ అభివృద్ధికి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనఉ2026 ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ఉ2047' విజన్ లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్‌ను పరిశీలించి, నేర్చుకుని, అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారతదేశానికి మార్గనిర్దేశం చేసే గొప్ప శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ, ఎస్సీఆర్టీ, విఐటిఎం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండివిడ్యువల్, గ్రూప్, టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, అలాగే 24 ఎన్‌జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జూరీ సభ్యులు,డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

## బాలానగర్ డీసీపీ రితీరాజ్



బాలానగర్, జనవరి 19 (ప్రభాత ఉదయం) మద్యం సేవించి వాహనాలను నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని బాలానగర్ డీసీపీ రితీరాజ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బాలానగర్ పోలీసులు సోమవారం వినూత్న అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్‌లో బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ రాజు ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమంలో వాహనదారులకు డీసీపీ రితీరాజ్ హెల్మెట్లు పంపిణీ చేశారు.

**కన్నీరు పెట్టించిన బాధితుల గాథలు:**

ఈ కార్యక్రమం కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులను భాగస్వామ్యం చేయడం అందరినీ ఆలోచింపజేసింది. ప్రమాద బాధితురాలు వందన మాట్లాడుతూ తన సోదరుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన ప్రమాదం తమ కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేసిందో వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక చిన్న అజాగ్రత్త రెండు కుటుంబాల భవిష్యత్తును అంధకారం చేస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆమె కోరారు. అనంతరం బాలానగర్ డీసీపీ రితీరాజ్ (ఐపీస్) మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజ స్థాపనే 'అరైవ్ అలైవ్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటా సుమారు 3,000 ప్రమాదాలు జరుగుతుండగా, దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రాణాలు తీస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదు, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే మా తపన. ఈ 'అరైవ్ అలైవ్' సందేశం ప్రతి ఇంటికీ చేరాలి బాలానగర్ డీసీపీ రితీరాజ్ తెలిపారు తెలిపారు. ఈ సదస్సులో కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీను బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ హరినాథ్, బాలానగర్ ఆర్ఐ నాగమణి, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కల్పనలో లోపాలు, అభివృద్ధి పనుల్లో జాప్యం

**ఫతేనగర్‌లో కార్పొరేటర్ వైఫల్యాలపై నిరసన ఉ దిష్టి బొమ్మ దహనం**

ఫతేనగర్, జనవరి 19 (ప్రభాత ఉదయం) ఎలా ఉందో ఫతేనగరో అలానే ఉంది ఫతేనగర్" అనే నినాదంతో ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్న బీజేపీ నాయకుడు కంచి మహేందర్ నాయకత్వంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ వైఫల్యాలకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఫతేనగర్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం, ప్రజా సమస్యలపై కార్పొరేటర్ స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ఫతేనగర్ అభివృద్ధి విషయంలో పాలకుల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తాము నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు బాలేష్, శివ, ప్రమోద్, సురేష్, ఉష, రేవప, అరవింద్, రవి, రమేష్, గుప్తా, నాగేష్, దుర్గాప్రసాద్, వినీత్, దినేష్, రాకేష్, రఘు, శ్రీనివాస్, దశరథ్‌తో పాటు పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఫతేనగర్ ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.




## తెలంగాణ గ్రామ పాలన అధికారుల స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాంచజన్య

గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 19(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా.. కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామ పాలనాధికారి డి.పాంచజన్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. హైదరాబాదులో తెలంగాణ గ్రామ పరిపాలన అధికారుల రాష్ట్ర కమిటీ సమావేశం ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లా నుండి తనపై నమ్మకం ఉంచి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన సెక్రటరోలీ పోస్టుకు న్యాయం చేస్తానని అన్నారు. గ్రామ పాలన అధికారుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు.



## టిఎస్ ఎంఈఎస్ఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 19 (ప్రభాత ఉదయం) గద్వాల ఐడిఓసిలో సోమవారం టిఎస్ ఎంఈఎస్ఏ (తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్) జోగులాంబ గద్వాల జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ సంబంధిత ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బషీర్ అహ్మద్, కార్యదర్శి మహమ్మద్ ఖలీమ్, ఇతర సభ్యులు సల్మాన్ రాజు, అనిల్ కుమార్, ఖాజా పాషా, మస్తాన్, హఫీజ్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టర్‌ని సన్మానించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్ పల్లి, జనవరి 19 (ప్రభాత ఉదయం) ఈనెల 13 న ఫరీదాబాద్ లో జరిగిన 34 వ జాతీయ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ కి చెందిన సీపీ మిశ్రా మాస్టర్ 2 లో 66 కేజీ కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించినందుకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్యాలయంలో మిశ్ర ని సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయంలో ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి జిమ్ లో శిక్షణ పొంది యువకులతో పాటు సీనియర్లు కూడా ఈ విధంగా మెడళ్ళు సాధించడం ఫతే నగర్ కే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి





**గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 19 ( ప్రభాత ఉదయం)**

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని,ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు.సోమవారం ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్‌లో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ పరిపాలన, అభివృద్ధిపై శిక్షణలో భాగంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, సర్పంచ్ పదవి అత్యంత ముఖ్యమైనదని, ప్రతి సర్పంచ్ అధికారులుతో సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ రోజు నుంచి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచాయతీ చట్టం 2018 ప్రకారం అన్ని నియమాలు, నిబంధనలను, విధులు,బడ్జెట్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు,ప్రభుత్వ పథకాల వినియోగం,అధికారులు సంప్రదింపు విధానం వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.గత 10వ తరగతి పరీక్షల్లో 10 శాతం మెరుగుదల సాధించామని,డీఎంఎఫ్టీ నిధుల ద్వారా విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. సర్పంచ్‌ల సహకారంతో విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి,ఆరోగ్యం,పోషకాహారం,ప్రాథమిక విద్యకు బలమైన పునాదిగా మార్చాలని సూచించారు.నీతి ఆయోగ్‌లో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా ఎంచుకున్నప్పటికీ, చిత్తశుద్ధితో పనిచేసి ఐదో స్థానాన్ని సాధించి,ఒక కోటి రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగిందన్నారు. గ్రామంలో మార్పు ఒక రోజులో రాదు కాబట్టి,అభివృద్ధికి నిరంతర కృషి మరియు స్థిరమైన పని అవసరమని తెలిపారు.గ్రామాల్లో గుడిసె ఇల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వరకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఈ విధమైన రాష్ట్ర,కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులైన గ్రామ ప్రజలకు పూర్తిగా చేరేలా సర్పంచ్‌లు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం సర్పంచ్‌ల బాధ్యత అని తెలిపారు.గ్రామస్థాయిలో జనన సర్టిఫికెట్లు,తాగునీటి సరఫరా,మౌలిక వసతుల పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రతి వారంలో ఒక గంట సమయాన్ని సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను త్వరగా పరిష్కరించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్పంచ్ ఆలోచనలో వచ్చిన మార్పు జిల్లా స్థాయిలో ఐదు లక్షల ప్రజలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని తెలిపారు.ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.గతంలో గ్రామాల్లో డంప్ యార్డులు, ట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్లు, చెట్లు నాటడం, క్రీడా మైదానాలు,శ్మశాన వాటికలు వంటి అనేక అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టామని తెలిపారు.రాబోయే ఐదేళ్లలో విద్య, వైద్యం, మహిళల సాధికారత,రైతుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రణాళికలు రూపొందించుకొని పంచాయతీ సెక్రటరీల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ఎన్ఆర్ఈజీఎస్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు తదితర పథకాల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు.రాష్ట్రపతి తర్వాత చెక్ పవర్ ఉన్నది సర్పంచ్‌లకేనని పేర్కొంటూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. బేధాభిప్రాయాలు లేకుండా సర్పంచ్‌లు,వార్డు సభ్యులు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు.చేను బాటల అభివృద్ధి కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేశామని, మిగిలిన గ్రామాలకు కూడా త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు ఐక్యతతో పనిచేస్తే గ్రామాలు మరింత ముందుకు వెళ్తాయని తెలిపారు.గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్,బెటాలియన్ కమాండెంట్ జయరాజు, సర్పంచులు,ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే

**మల్కాజ్‌గిరి, జనవరి 19(ప్రభాత ఉదయం)**



నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం అంచనాలు రూపొందించి నిధులు మంజూరు చేయాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి జోనల్ కమిషనర్ను కలిసి కోరారు. సోమవారంమల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్ ని మర్యాదపూర్వకంగా కలిసి, మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించి సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా చర్చించిన అంశాలు:మచ్చ బొల్లారం డివిజన్‌లోని అల్వాల్ హై టెన్షన్ డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి.7 కాలనీలకు సంబంధించిన ట్రంక్ మెయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.వివిధ డివిజన్లలో బాక్స్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి.చెరువుల పరిరక్షణ, ఆధునీకరణ చేపట్టి, చెరువుల్లో ఏర్పడిన గుర్రపు డెక్కను తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా,విష్ణుపూరి ఎక్స్టెన్షన్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణం,బండ చెరువు, మిర్జాలగూడ లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం కోసం స్టార్మ్ డ్రైన్ నిర్మాణం,ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని సత్తిరెడ్డి కాలనీ నుంచి లక్ష్మీనగర్‌కు వెళ్లే బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయడం,ఆల్వాల్‌ఉమల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో స్మశాన వాటికల అభివృద్ధి,వెంకటాపురం డివిజన్‌లోని శివనగర్ డ్యామేజ్ రోడ్డు పనులను పూర్తిచేయడం,అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాల్స్‌ను పూర్తి చేయడం వంటి పలు అభివృద్ధి పనులపై చర్చించారు.అలాగే, మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమస్యలను నిరంతరం సమీక్షించేందుకు నెలకు ఒకసారి జోనల్ కమిషనర్ తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించగా, జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:కార్పొరేటర్లు శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, అమీనుద్దీన్, ఉస్మాన్, ఉపేం దర్, వెంకటేష్, సురేష్, జనార్ధన్, యాదగిరి సంపత్ యాదవ్, బాలకృష్ణ, బాచి, నర్సింగరావు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్‌గిరి,జనవరి19(ప్రభాత ఉదయం)**

మల్కాజ్‌గిరి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్‌లో రూ.29 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ప్రణాళికబద్ధంగా అమలు చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మల్కాజ్ గిరి సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి , స్థానిక కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా:

## సర్పంచ్ గోదావరి లస్మన్న.. పాఠశాల కు ప్రహరీ గోడ మంజూరి..

**ఆదిలాబాద్ జిల్లాప్రతినిధి జనవరి 19( ప్రభాత ఉదయం)**

గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కుమారి గ్రామసర్పంచ్ గోదావరి లస్మన్న అన్నారు.నేరడిగొండ మండలం కుమారి గ్రామంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రాంగణానికి రూ. 10 లక్షల వ్యయంతో ప్రహరి గోడ పనులు ప్రారంభించారు. గ్రామ విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి ఈ పనికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోదావరి లస్మన్న ఉపసర్పంచ్ ఆడేపు రవి ఆడెపు రవి, వార్డ్ మెంబర్స్, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్, ప్రధానోపాధ్యాయులు మధుకర్ రెడ్డి, స్కూల్ చైర్మెన్ కీర్తి గౌడ్ అలాగే కాంగ్రెస్ నాయకులు మురళిగౌడ్, బ్రాహ్మయ్య, గంగయ్య సార్ల లస్మన్న చిలుకయ్య పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ... పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరింత భద్రత కలుగుతుందని, ఇది పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి పనులు మరిన్ని చేపట్టేందుకు పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్ ఐ శ్రీనివాసులు

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన పోలీసులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 19 (ప్రభాత ఉదయం)**




ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంఉ2026లో భాగంగా “రోడ్డు భద్రత మన అందరి బాధ్యత” అనే సందేశంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువత, స్థానిక పెద్దలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నేడు మైలార్ దేవుపల్లి, శివరాంపల్లి, కాటేదాన్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రాజేంద్రనగర్, జనవరి 19(ప్రభాత ఉదయం)**

మైలార్ దేవ్ పల్లి, శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ల పరిధిలలో మంగళవారం వివిధ మరమ్మత్రా నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ల అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాస్, నవీన్ లు తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దుర్గా నగర్ లీడర్, అబ్దుల్లా కాలనీ ఫీడర్, మైలార్ దేవుపల్లి విలేజ్ ఫీడర్, బృందావన్ కాలనీ ఫీడర్, ఎండి పల్లి పారిశ్రామిక వాడ ఫీడర్, పల్లె చెరువు ఫీడర్, బండ్లగూడ, రెహమత్ కాలనీ, లలో ఘన ప్రాంతాలైన మొగల్ కాలనీ, ప్రగతి కాలనీ, ఎండి పల్లి గ్రామం, మొగల్ కాలేజ్, బృందావన్ కాలనీ, దుర్గా నగర్, వినాయక నగర్, క్రిస్టల్ టౌన్, రహమత్ కాలనీ, జహంగీరాబాద్, వాది ఈ ఫర్హాన్, అబ్దుల్లా కల్లా ని, పటేల్ నగర్, హరిజన్ బస్తి, దస్తగిరి నగర్, ఆశమాబాద్, యూసఫ్ గుల్షన్ కాలనీ, టవర్ గల్లి, కింగ్స్ ఎవెన్యూ, అలీ నగర్, తమిళ్ బస్తి, బండ్లగూడ, పల్లె చెరువు, గుమ్మడి కృష్ణ రెడ్డి నగర్, అయేషా కాలనీ, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**శివరాం పల్లిలో**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. ఎన్ పి ఏ సబ్ స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, శివరాంపల్లి ఫీడర్, హసన్ నగర్ ఫీడర్ పరిధిలలో గల ప్రాంతాలైన ప్రశాంత్ కాలనీ, ఎన్పీఏ కాలనీ, ఎన్టీఆర్ నగర్, ఇందిరానగర్, హసన్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.ఉదయం 09:30 నుండి మధ్యాహ్నం 13:00 వరకు దుర్గానగర్, కల్లు కాంపౌండ్, దుర్గానగర్ హిల్స్, నాగమలై వెంచర్, దుర్గామాత ఆలయ ప్రాంతం, అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంతం, శాంతినగర్, గణేష్ నగర్, పయనీర్ పాఠశాల, గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాల, విజయ్ సేల్స్, న్యూ మెఫిల్ హోటల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో

# బీటలు వారుతున్న బిఆర్ఎస్

### కాంగ్రెస్ వైపు ముగ్గు చూపుతున్న యువత


**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) జనవరి 19 ( ప్రభాత ఉదయం):**

ఉప్పల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు.

కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు, శివ, వినోద్ నాయక్ ల ఆధ్వర్యంలో బారీ సంఖ్యలో చేరారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) ఏ బ్లాక్ కార్యదర్శి మురళీ కృష్ణ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్, డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న, హబ్సిగూడా రామాలయం చైర్మెన్ చింతల బాబురావు ఎస్సీ సెల్ నాయకులు సోలమన్ బాబు, ఎస్టి సెల్ మల్లు నాయక్, జావిద్, డివిజన్ కాంగ్రెస్ కార్యదర్శి సుమన్, సాయి కుమార్, సాయి కిరణ్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు ఉమేశ్, రంజిత్, సురేష్, మహేశ్, మధు, రాజేష్, రోహిత్, పృథ్వీ, తిరుమల, సాయి, సునీల్, యాకుబ్, వేణు, గోపి, సిద్దార్ధ్, మహేశ్,చింటూ కిరణ్, రాహుల్, సీను, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## ఎన్ఎఫ్‌సి రైల్వే ఓవర్ బ్రిడ్జి విస్తీర్ణ చేయాలి: బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం) జనవరి 19 ( ప్రభాత ఉదయం ):-**

ఎన్ ఎఫ్ సి రైల్వే ఓవర్ బ్రిడ్జి విస్తీర్ణ చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్ ఎఫ్ సి రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను ఆయన నివాసంలో కలిసిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్ ఎఫ్ సి రైల్వే బ్రిడ్జి వంతెనను సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారని అన్నారు. ప్రాంతంలో జనాభా వేగంగా పెరగడంతో కొత్త కాలనీలు విస్తరించయని అన్నారు. ప్రస్తుతం ఈ వంతెన ట్రాఫిక్‌ను మోయలేక పోతోందని అన్నారు. ఇది హబ్సిగూడా నుండి ఈసీఐఎల్, బోడుప్పల్ నుండి ఈసీఐఎల్‌కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రోజూకు వేలాది మంది ప్రయాణికులు దీనిపై ఆధారపడుతున్నారన్నారు.ఈ వంతెన వెడల్పు తక్కువగా ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని అన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరమన్నారు. ఈ పనుల కోసం ప్రత్యేక రైల్వే అభివృద్ధి ప్రణాళిక ఎస్ ఆర్ డి పి కింద నిధులు ఇప్పటికే విడుదలైనట్లు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నెలకొన్న సమస్యను పరిశీలించి ఎన్ ఎఫ్ సి రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపుకు అనుమతి ఇప్పించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. నెలకొన్న సమస్యలపై మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే

# కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్

### కొత్తకోట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### కొత్తకోటలో 399 మహిళా సంఘాలకు 65 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు

**కొత్తకోట జనవరి 19( ప్రభాత ఉదయం)**

కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే కాంగ్రెస్ ప్రజా పాలన ఆ దిశగా కొనసాగుతుందని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని కొత్తకోట మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయ మోగాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మహిళలకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం రాయల్ ఫంక్షన్ హాల్ లో ఇందిర మహిళా శక్తి సంబరాలు పథకం లో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలను చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై తన చేతుల మీదుగా చెక్కులను, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ... కొత్తకోటలో 399 మహిళా సంఘాలకు 65,లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను, ఇప్పటివరకు 17వేల కోట్ల రూపాయలను మహిళల సంఘాలకు అందజేశామని అన్నారు. 144, ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుమీద ఇస్తున్నామని, ఇందిరమ్మ చీరలను 2000,మంది మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చక గడిచిన రెండేళ్ల కాలంలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టిందని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కొత్తకోట అభివృద్ధిని చేసుకునే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిలు బోయేజ్,కృష్ణారెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు, వేముల శ్రీనివాసరెడ్డి, డాక్టర్ పి జె బాబు, శేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మిషేక్,సుభాష్,తదితరులు పాల్గొన్నారు.






అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు

## అవినీతి అంతం భారతీయ జనతా పార్టీ పంతం: మల్లికార్జున్ గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 19 ( ప్రభాత ఉదయం)**

అవినీతిని అంతం చేయడము భారతీయ జనతా పార్టీ పంపమని మల్లికార్జున్ గౌడ్ అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పనికిరాని వాణి ప్రజల ప్రజావాణి అవినీతి అంతం బిజెపి పంతం అంటూ ప్లే కార్సులతో ప్రజల సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడున్నావ్ అవినీతిని అంతం చేయడమే భారతీయ జనతా పార్టీ పంపమని కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. కొత్తచెరువు, చిన్నరాయన చెరువులలో గుర్రపుడెక్కతో నిండిపోయి దోమల బెడద ఎక్కువైందన్నారు. పక్కల కాలనీల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని చెప్పారు. అంతర్గత రోడ్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందికరంగా మారాయని వెల్లడించారు. యుద్ధ ప్రాతిపదికన ప్రజా సమస్యలపై చర్యలు తీసుకోవాలని అల్వాల్ సర్కిల్ డిసికి వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్ మూడు డివిజన్ల అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, దండుగుల వెంకటేష్, శేఖర్, నిమ్మ కృష్ణారెడ్డి, మురళీకృష్ణ, లక్ష్మణ్, వినయ్ శంకర్, బాబి, అనిల్ యాదవ్, మాచర్ల శ్రీనివాస్, మొయి సుజాత , టి సుజాత, కరుణ శ్రీ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**బోధన్,జనవరి19( ప్రభాత ఉదయం)**

బోధన్ పట్టణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మాజీ ఎమ్మెల్యే షకీల్ హయాంలో మంజూరైన పనులను కూడా నిలిపివేసి ప్రజలను శిక్షిస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బోధన్ పట్టణం లో జరిగిన బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... బోధన్ పై గులాబీ జెండా ఖాయం అన్నారు. బోధన్ టౌన్ మీటింగ్ చూస్తుంటే నియోజకవర్గ, జిల్లా స్థాయి సభలా ఉందని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే బోధన్ మున్సిపాలిటీపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షకీల్ నాయకత్వంలో 36 మంది కౌన్సిలర్లు భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. కేసిఆర్, కేటిఆర్ సహకారంతో షకీల్ బోధన్ అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయించారని, అందులో 60 కోట్ల పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా ఇక్కడి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 40 కోట్ల పనులను చేయకుండా అడ్డుకుందని విమర్శించారు. రోడ్లన్నీ గుంతల మయంగా మారినా కనీసం మరమ్మతులు కూడా చేయలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ÷ండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. సివిల్ సప్లైస్, లిక్కర్, బొగ్గు కుంభకోణాల్లో మంత్రులు, సీఎం వాటాల కోసం కొట్టుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డిల మధ్య వాటాల పంపకాల్లో తేడాలు వచ్చి రోడ్డున పడ్డారని ఎద్దేవా చేశారు. షకీల్ హయాంలో పగడపల్లి వద్ద నదిపై చెక్ డ్యాం నిర్మించి రైతులకు మేలు చేశామని, ఇప్పుడున్న ఇరిగేషన్ శాఖ మంత్రి, స్థానిక పెద్ద మనుషులు ఒక్క కొత్త చెక్ డ్యాం ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నించారు. ÷లంగాణ ఉద్యమకారులపై తుపాకీ పట్టుకొని తిరిగిన చరిత్ర రేవంత్ రెడ్డిదని, అటువంటి వ్యక్తికి బీఆర్ఎస్ జెండాను తాకే నైతిక అర్హత లేదని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ తెలంగాణ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనడానికి డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, ఆయన ఒక తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు చెప్పుచేతల్లో నడిచే రేవంత్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ÷లంగాణ రాష్ట్ర ఏర్పాటు కు చంద్రబాబు నాయుడు అడ్డ పడ్డాడు కాబట్టే తెలంగాణా ప్రజలు తెలుగుదేశం పార్టీ ని తెలంగాణ నుండి ఆంధ్రకు పంపించారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఈ రెండేళ్లలో ఆ డబ్బులు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారు. అంటే ఒక్కో మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 60,000 బాకీ పడింది' అని ప్రశాంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించారు. రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీల వీడియోలను (పెన్షన్ పెంపు, మహిళలకు ఆర్థిక సాయం) ప్రతి ఇంటికి వెళ్లి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'మాట తప్పిన కాంగ్రెస్ కు ఓటు ఎందుకు వేయాలి?' అని ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు.తెలంగాణ ప్రజలకు కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అని, బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.




## హెవీ వెహికల్స్ డ్రైవర్స్‌కి రోడ్డు భద్రతపై అవగాహన

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 19(ప్రభాత ఉదయం):**

జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు భాగంగా సోమవారం హెవీ వెహికల్స్ డ్రైవర్స్ కి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ పరిమితికి మించి బరువులు రవాణా చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి వేగంతో వెళ్లకూడదని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ ఎండీ సమద్, కార్యాలయ సిబ్బంది, హెవీ వెహికల్స్ డ్రైవర్లు పాల్గొన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608